www.prajasakti.com
ప్రజాశక్తి
ఆదివారం 13 నవంబర్ 2022
5
కాకినాడ



నేడు విద్యుత్ సరఫరా నిలుపుదల

ప్రజాశక్తి-పెద్దాపురం

స్థానిక ఎడిబి రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా ఈ నెల 13న కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిలిపివేయనున్నట్టు విద్యుత్ శాఖ ఎఇ జి.ప్రసాద్ తెలిపారు. ఎడిబి రోడ్డు ఫేజ్-2 ఇండస్ట్రియల్ పార్క్ నుంచి ఆదిత్య కాలేజీ వరకు, ఫేజ్-2 ఇండస్ట్రియల్ ఏరియా, సూరంపాలెం రహదారి, పెద్దాపురం-ఆనూరు అగ్రికల్చర్ లైన్, బృందావన్ కాలనీల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు. దీన్ని ఆయా ప్రాంతాల విద్యుత్ వినియోగదారులు గమనించాలన్నారు.

పునాదుల్లోనే అంగన్‌వాడీ భవనాలు

- నత్తనడకన నిర్మాణాలు
- బిల్లుల విడుదలలో జాప్యం
- పట్టించుకోని అధికారులు



సామర్లకోట మండలం వేట్లపాలెంలో పిల్లర్ల దశలోనే భవనం



శంఖవరం మండలం కేంద్రంలో అసంపూర్తిగా పునాది

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

రెండో దశ నాడు-నేడు పనుల్లో భాగంగా చేపట్టిన అనేక అంగన్‌వాడీ భవనాల నిర్మాణ పనులు ఇంకా ప్రారంభం కాలేదు. కొన్నింటికి శంకుస్థాపనలు మాత్రమే పూర్తి కాగా, మరికొన్ని పునాదుల్లోనే ఉన్నాయి. పనులు మొదలై నాలుగు నెలలు కావస్తున్నా నిర్మాణాలు వేగవంతంగా జరగడం లేదు. సంబంధిత శాఖ అధికారులతో కలెక్టర్ ప్రతీ వారం ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి రివ్యూలు చేస్తూ పనులను వేగవంతం చేయాలని ఆదేశాలిస్తున్నా పురోగతి కనిపించడం లేదు. బిల్లుల విడుదల్లో జాప్యం కారణంగా ముందుకు సాగడం లేదని క్షేత్రస్థాయి అధికారులు చెబుతున్నారు.

కాకినాడ జిల్లాలో 10 ప్రాజెక్టుల పరిధిలో 1986 మెయిన్, మినీ అంగన్‌వాడీ సెంటర్లు ఉన్నాయి. వీటిలో 70 శాతం సొంత భవనాలుండగా మిగిలినవి అద్దె భవనల్లో కొనసాగుతున్నాయి. అన్ని కేంద్రాల్లోనూ 1,06,949 మంది పిల్లలు ఉన్నారు. 11,989 మంది బాలింతలు,16,243 మంది గర్భవతులు ఉన్నారు. నాడు నేడు రెండో విడతలో 98 అంగన్‌వాడీ భవనాలు మంజూరయ్యాయి. ఒక్కోదానికి రూ.13.5 లక్షలు, ఫర్నిచర్ కోసం రూ.2.5 లక్షలు కేటాయించారు. పంచాయతీరాజ్, సమగ్రశిక్షాభియాన్, ఆర్‌డబ్ల్యుఎస్, మున్సిపల్, పబ్లిక్ హెల్త్ తదితర శాఖ ఇంజినీరింగ్ అధికారులతో పనులను పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశించింది.

28 చోట్ల ప్రారంభం కాని పనులు

నిర్మాణ పనులకు నాలుగు నెలల క్రితమే నిధులు మంజూరైనా జగ్గంపేట, కిర్లంపూడి, ఇదే మండలంలోని సింహాద్రిపురం, గొల్లప్రోలు మండలంలోని చేబ్రోలులో మూడు, పిఠాపురం మండలంలో నర్సింగపురం, యు.కొత్తపల్లి మండలంలోని కొమరగిరి, ఉప్పాడ, పొన్నాడ, రామరాఘవపురం, ఎండపల్లి, పెద్దాపురం మండలంలోని వాలు తిమ్మాపురం, సామర్లకోట మండలంలోని వేట్లపాలెం, జొన్నలదొడ్డి, ప్రత్తిపాడు మండలంలోని గర్జనపూడి, తాళ్లరేవు మండలం పి.మల్లవరం, తుని తదితర ప్రాంతాల్లో 28 భవనాలు ఇంకా పనులు ప్రారంభం కాలేదు. ఎప్పుడు ప్రారంభమవుతాయనేది అధికారులు స్పష్టత ఇవ్వడం లేదు.

30 భవనాలు ఇంకా గ్రౌండ్ స్థాయిలోనే....

జగ్గంపేటలోని మార్కెట్, రామాలయం, పోలీస్ స్టేషన్, ఇదే మండలంలోని నరేంద్రపట్నం, ఖండ్రిగ, బలభద్రపురం, కిర్లంపూడి మండలంలోని జగపతి రాజనగరం, వేలంక, తామరాడ, మర్లావ, ఆర్‌బి.పట్నం, తొండంగి మండలంలోని ఒంటిమామిడి దానవాయిపేట నర్సాపేట, తుని మండలంలోని రాపాక, వి.కొత్తూరు, పెద్దాపురం, తొండంగి, కరప, తాళ్లరేవు తదితర ప్రాంతాల్లో నిర్మాణాలు గ్రౌండ్ స్థాయిలోనే ఉండిపోయాయి. శంకుస్థాపనలు చేసినా.. పనులు ఇంకా మొదలు కాలేదు. కిర్లంపూడి మండలం గెద్దనాపల్లి, పాలెం, గోనేడ, వేలంకలో మాత్రమే పునాదులు పూర్తయ్యాయి.

త్వరలోనే పనులు పూర్తి



అంగన్‌వాడీ భవనాల నిర్మాణ పనులను ఆయా శాఖల ఇంజినీరింగ్ అధికారులు పర్యవేక్షిస్తున్నారు. నిధులు విడుదలలో ఎటువంటి జాప్యం లేదు. త్వరలోనే పనులు పూర్తయ్యే అవకాశం ఉంది. నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఇప్పటికే జిల్లా కలెక్టర్ కత్తికా శుక్లా ఆదేశాలు జారీ చేశారు.

- ప్రవీణ, ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్

జెవివిది ప్రజాసైన్స్ ఉద్యమం

జెవివి ప్లీనరీలో ఎంఎల్‌సిలు ఐవి, బాబ్జీ



మాట్లాడుతున్న ఎంఎల్‌సి ఐవి

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

ప్రజల కోసం సైన్స్, ప్రగతి కోసం సైన్స్, పర్యావరణం కోసం సైన్స్ నినాదాలతో పనిచేస్తున్న జన విజ్ఞాన వేదిక ప్రజాసైన్స్ ఉద్యమాన్ని ముందుకు తీసుకు వెళ్ళేందుకు మరింత కృషి చేయాలని ఆహ్వాన సంఘ అధ్యక్షుడు, ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరరావు అన్నారు. భారతదేశం ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు శాస్త్రీయ పద్ధతిలో పరిష్కారాలను, ప్రత్యామ్నాయాలను జనవిజ్ఞానవేదిక చూపగలదని పేర్కొన్నారు. రెండు రోజులు పాటు జరగనున్న జనవిజ్ఞాన వేదిక 17వ రాష్ట్ర ప్లీనరీ సమావేశాలు శనివారం కాకినాడ జెన్‌టియుకె ప్రాంగణంలో ప్రారంభమయ్యాయి. జెవివి రాష్ట్ర అధ్యక్షులు రాజశేఖర్ రాహుల్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఐవి మాట్లాడుతూ రాష్ట్ర ప్లీనరీ సమావేశాలు ఇక్కడ జరుగుతున్న తరుణంలో కాకినాడ విశిష్టతను, చరిత్రను వివరించారు. జన విజ్ఞాన వేదిక తన ప్రస్థానంలో అనేక ఉద్యమాలు నిర్వహించిందన్నారు. మూఢనమ్మకాలను పారద్రోలేందుకు, ప్రజల్లో చైతన్యం నింపేందుకు వివిధ కార్యక్రమాలు చేపట్టిందన్నారు. అందరికీ ఆరోగ్యం కావాలని మందుల కోసం మనుషులు కాకుండా మనుషుల కోసం మందులు ఉండాలని ప్రశ్నించిందన్నారు. కేరళ స్ఫూర్తితో అనేక సైన్సు ఉద్యమాలు ఎపిలో జరిగాయన్నారు. పిల్లల కోసం చెకుముకి కార్యక్రమాలు నిర్వహిస్తోందని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ, ప్రకతి వనరులను కాపాడుకోవడం వంటి అనేక అంశాలపై ప్రజలను చైతన్యవంతం చేస్తుందని తెలిపారు. 35 ఏళ్ల కాలంలో చేసిన కృషిని వివరించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జెన్‌టియుకె వైస్ ఛాన్సలర్ జివిఆర్ ప్రసాద్ రాజు మాట్లాడుతూ ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలని, గుణాత్మక విద్యను సాకారం చేయడంలో భావిపౌరులను సరైన మార్గంలో పెట్టగలిగే సామర్థ్య ఉపాధ్యాయుల కుందని, జనవిజ్ఞాన వేదిక ఈ దిశగా విద్యార్థులను తీర్చి దిద్దడంలో చేస్తున్న కృషిని ఆయన శ్లాఘించారు. ఎంఎల్‌సి షేక్ సాబ్జీ మాట్లాడుతూ శాస్త్రీయ దక్పథాన్ని ప్రచారం చేయడంలో జెవివి కృషి అద్భుతమని, మన శక్తిని మరింతగా పెంచు కోవాల్సి ఉందని సూచించారు. జెవివి రాష్ట్ర గౌరవాధ్యక్షుడు డాక్టర్ స్టాలిన్, డాక్టర్ జి.శివన్నారాయణ, పూర్వ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చల్లా రవికుమార్, రాష్ట్ర నాయకులు మురళీధర్, త్రిమూర్తులు తదితరులు మాట్లాడారు. 1988లో జెవివి ఏర్పడినప్పటి నుంచి ప్రజలను చైతన్యవంతం చేసేందుకు అనేక కార్యక్రమాలు, ఉద్యమాలు నిర్వహించినట్టు చెప్పారు. భవిష్యత్తులో మరింత బలమైన ఉద్యమాలు నిర్మించే దిశగా కార్యకర్తలు పునరంకితం అవ్వాలని ఆకాంక్షించారు. లౌకికవాదం, సాంస్కతిక వికాసానికి, స్వావలంబన, సమగ్ర అభివద్ధికి, ఆశయాలకు మరింత కృషి జరగాలని కోరారు. ప్రతి ఒక్కరూ ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని కోరారు ప్రశ్నిస్తే దాడులు జైలుకు పంపిస్తున్న నేటి కాలంలో జెవివి పాత్ర మరింత మెరుగుపడాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర సమతా కన్వీనర్ తేజస్విని దేవి, రాష్ట్ర కార్యదర్శి రాధారాణి, తెలంగాణ జెవివి వేదిక కార్యదర్శి శ్రీనాథ్, యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు జి.ప్రభాకరవర్మ, జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు కెఎంఎంఆర్ ప్రసాద్, కార్యదర్శి రామారావు తదితరులు జన విజ్ఞాన వేదిక చేస్తున్న కృషి గురించి వివరించారు. భవిష్యత్ కార్యాచరణపై సూచనలు తెలిపారు. తొలుత జాతీయ పతాకాన్ని రాష్ట్ర గౌరవాధ్యక్షులు డాక్టర్ చెలికాని స్టాలిన్ ఆవిష్కరించారు. వేదిక ఉద్యమ పతాకాన్ని సీనియర్ గౌరవాధ్యక్షులు, సీనియర్ నాయకులు మేకా సుబ్బారావు ఆవిష్కరించారు. ఉద్యమ గీతాలను ప్రజా నాట్యమండలి కళాకారులు ఆలపించారు. సైన్సు ఎగ్జిబిషన్‌ను ఎంఎల్‌సి ఐ.వెంకటేశ్వరరావు ప్రారంభించారు.

పుస్తకావిష్కరణలు

జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు బుద్ధ శ్రీనివాస్ రాసిన సైన్సు నాటికలు పుస్తకాన్ని డాక్టర్ స్టాలిన్, ఎంఎల్‌సి ఐవి ఆవిష్కరించారు. మేజిక్కు- లాజిక్కు పుస్తకాన్ని ఎంఎల్‌సిలు ఐవి, షేక్ సాబ్జీ ఆవిష్కరించారు. స్పేస్ సైన్సు గ్రంథాన్ని గోపాలం శివన్నారాయణ, డాక్టర్ స్టాలిన్ ఆవిష్కరించారు. చెకుముకి నవంబర్ సంచికను డాక్టర్ చల్లా రవికుమార్, ఎంఎల్‌సి షేక్ సాబ్జీ, మరో ఎంఎల్‌సి ఐవి ఆవిష్కరించారు.

జనవిజ్ఞాన వేదిక సాహిత్యాన్ని డిజిటలైజ్ చేయాలి

జనవిజ్ఞాన వేదిక శాస్త్రీయ దక్పథాన్ని ప్రజల్లో పెంపొందించే కృషితో బాటుగా, అద్భుతమైన తెలుగు సాహిత్యాన్ని, కథలను, భాషా క్రీడలను రచనల రూపంలో ప్రచురించిందని, ఈ సాహిత్యాన్ని వికీడియాలో ఉంచే విధంగా కృషి చేయాలని, అనువాదాలను అందుబాటులోకి తేవాలని జనవిజ్ఞానవేదిక పూర్వ రాష్ట్ర నాయకులు ఎన్.ప్రతాపరెడ్డి వీడియో ద్వారా సమావేశంలో ప్రసంగించి దిశా నిర్దేశం చేశారు.

ఉద్యోగుల సమస్యల పరిష్కారమే లక్ష్యం

ప్రజాశక్తి-కాకినాడ

రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా ఎపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఎపిజిఇఎ) విశేష కృషి చేస్తోందని నాయకులు తెలిపారు. శనివారం స్థానిక రంగరాయ కళాశాల ఆడిటోరియంలో విలేకరులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎపిజిఇఎ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.శ్రీకాంత్ రాజు మాట్లాడుతూ ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రెండో వార్షిక సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభకు 26 జిల్లాల నుంచి అధ్యక్ష, కార్యదర్శులతో పాటు జిల్లాకు చెందిన ఉద్యోగులు అధిక సంఖ్యలో హాజరవుతారని చెప్పారు. గతంలో ఉమ్మడిగా ఉన్న జిల్లాను కొత్త జిల్లాల అధ్యక్షులను, కార్యవర్గ సభ్యుల ఎంపిక ఉంటుందన్నారు. సభకు రాష్ట్ర అధ్యక్షుడు కెఆర్.సూర్యనారాయణ, కలెక్టర్ కృతికా శుక్లా ముఖ్యఅతిథిగా హాజరవుతారన్నారు. ఈ సభలో సుమారు 70 ప్రభుత్వ శాఖలకు చెందిన ఉద్యోగులు హాజరై అతి పెద్ద సంఘంగా అవతరించిందని శ్రీకాంత్ రాజు చెప్పారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఈ సంఘం పని చేస్తుందన్నారు. ఆదివారం జరిగే సభలో నూతన కార్యవర్గాన్ని ప్రకటిస్తారని చెప్పారు. ఉద్యోగ సమస్యలన్నీ తెలుసుకుని ఈ సంఘం రాష్ట్ర స్థాయిలో సమావేశమై ఉన్న ఇబ్బందులను తొలగిస్తామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం.జగన్నాథం, ఆర్ అండ్ బి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చెల్లుబోయిన పాపారావు, ఉద్యోగ సంఘాల నాయకులు బొల్లు కృష్ణ, బి.విజయలక్ష్మి, కె.రాజామణి, వీరయ్య, జయ, కె.బ్రహ్మాజీ తదితరులు పాల్గొన్నారు.

స్కీమ్ వర్కర్ల రద్దు ఆలోచన విరమించాలి



సభలో మాట్లాడుతున్న శేషబాబ్జి

ప్రజాశక్తి-కోటనందూరు

స్కీమ్ వర్కర్ల రద్దు ఆలోచన కేంద్ర ప్రభుత్వం తక్షణమే విరమించుకోవాలని సిఐటియు జిల్లా నాయకులు దువ్వా శేషుబాబ్జి అన్నారు. శనివారం మండల కేంద్రమైన కోటనందూరులో నిర్వహించిన సిఐటియు మండల మహాసభకలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక చట్టాలను, హక్కులను కాలరాస్తూ అడ్డుగోలుగా జారీ చేస్తూ కార్మికులు జీవితాలతో ఆటలాడుకుంటున్నారని ఆయన విమర్శించారు. గతంలో ఎన్నడూ లేనంత విధంగా కార్మికుల హక్కులకు భంగం కలిపిస్తూ తీసుకుంటున్న తీర్మానాల వల్ల కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. స్కీమ్ వర్కర్లకు రూ.26 వేల కనీస వేతనం ఇవ్వాలని, భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రమాదాల్లోనూ గాయపడిన మరణించిన భవన కార్మికులకు ఇవ్వవలసిన పరిహారాలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. స్కీం వర్కర్ లందరూ ఉద్యమాలకు సిద్ధం కావాలని లేని పక్షంలో కేంద్ర ప్రభుత్వం స్కీం వర్కర్లను రద్దు చేసే ఆలోచనలతో కుట్ర పన్నుతుందన్నారు. డిసెంబర్ 16, 17 తేదీల్లో జిల్లా మహాసభను నిర్వహిస్తామని, దీన్ని విజయవంతం చేయాలని ఆయన కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ మహాసభలో అంగన్‌వాడీ, ఆశ, మిడ్డేమీల్స్, భవన కార్మిక, పంచాయతీరాజ్, స్కీమ్ వర్కర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సిఐటియు నూతన కార్యవర్గం ఎన్నిక

సిఐటియు మండల కార్యవర్గ ఎన్నికను శనివారం నిర్వహించారు. 12 మంది సభ్యులతో కమిటీని ఏర్పాటు చేసి సిఐటియు మండల అధ్యక్షులు టి.రమణ, సిఐటియు ప్రధాన కార్యదర్శిగా ఎస్‌కె.పద్మ నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో రమణమ్మ, లీల, రమణ, తాతారావు, నూకరాజు, రత్నం, దుర్గ, అప్పన్న, కమలారాణి నాగమణి, దేవుడమ్మ పాల్గొన్నారు.

మోడీ గో బ్యాక్ : వామపక్షాల నిరసన



కాకినాడలో ధర్నా చేస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-కాకినాడ, తాళ్లరేవు

విభజన చట్టంలోని హామీలను అమలు చేయకుండా, త్యాగాలతో సాధించుకున్న విశాఖ ఉక్కును ప్రైవేటుపరం చేయడానికి పూనుకున్న నరేంద్ర మోడీకి విశాఖ పర్యటన చేసే హక్కు లేదని, గో బ్యాక్ మోడీ అంటూ కాకినాడ ఇంద్రపాలెం లాకులు, అంబేద్కర్ విగ్రహం వద్ద సిపిఎం, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ, సిపిఐ, లిబరేషన్ తదితర వామపక్ష పార్టీలు శనివారం నిరసన ధర్నా చేపట్టారు. ఈ ధర్నాను ఉద్దేశించి సిపిఎం జిల్లా కన్వీనర్ ఎం.రాజశేఖర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని అధికార ప్రతిపక్ష పార్టీలన్నీ ఆంధ్రప్రదేశ్‌కు ద్రోహం చేసిన నరేంద్ర మోడీని బలపరుస్తున్నాయని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్‌కు పిడికెడు మట్టి, చెంబుడు నీళ్లు ఇచ్చిన నరేంద్ర మోడీ పాసిపోయిన లడ్డూలు ఇచ్చారని విమర్శించిన జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆ పాసిపోయిన లడ్డూల కోసం నిన్న మోడీని కలిసారా అని ఎద్దేవా చేశారు. వైసిపి, టిడిపి, జనసేన పార్టీలు ఆంధ్రకు మోడీ చేసిన ద్రోహాన్ని ప్రశ్నించడం లేదని విమర్శించారు. ఈ పార్టీలు మోడీతో కుమ్మక్కయ్యాయని విమర్శించారు. సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జె.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 2014 తిరుపతిలో ఎన్నికల ఎన్నికల బహిరంగ సభలో ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా కల్పిస్తానని చెప్పిన మోడీ ఆ హామీని అమలు చేయకుండా ఏ మొహం పెట్టుకుని విశాఖ వస్తున్నారని ప్రశ్నించారు. 64 గ్రామాలు ఖాళీ చేసి, 26వేల ఎకరాల భూములు ఇచ్చి, 64 మంది ప్రజాప్రతినిధులు రాజీనామా చేసి, 32 మంది తమ ప్రాణాలను అర్పించి, త్యాగాలతో సాధించుకున్న విశాఖ ఉక్కును ప్రైవేటుపరం చేసే హక్కు మోడీకి ఎవరు ఇచ్చారని ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా కల్పించాలని, విశాఖ రైల్వే జోన్ మంజూరు చేయాలని, ఉత్తరాంధ్రకు స్పెషల్ ప్యాకేజీ ప్రకటించాలని, రాయలసీమకు స్పెషల్ ప్యాకేజీ ప్రకటించాలని, కడప ఉక్కు ఫ్యాక్టరీ మంజూరు చేయాలని విశాఖ ఉక్కును ప్రభుత్వ రంగంలో కొనసాగించాలని వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. అందుకోసం ప్రజలు పోరాడాలని పిలుపునిచ్చారు. దళిత ఉద్యమ నేత అయితాబత్తుల రామేశ్వరావు మాట్లాడుతూ మోడీ అధికారానికి వచ్చిన తర్వాత ప్రజలపై పన్నుల భారం, ధరల భారం భారీగా పెరిగిందని, నిరుద్యోగం పేదరికం అసమానతలు అంతులేకుండా పెరిగాయని, రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ, పౌర హక్కులను హరిస్తూ, ప్రజల కోసం మాట్లాడే వారిని జైల్లో పెడుతున్నారని విమర్శించారు. ప్రజా వ్యతిరేకి మోడీ గో బ్యాక్ అంటూ నినదించారు. ఈ కార్యక్రమంలో కె.వీరబాబు, మలకల వెంకటరమణ, పి.వీరబాబు, జ్యోతి, పి.బసవయ్య, బంగారు సత్యనారాయణ, సాదే సతీష్, మేడిశెట్టి వెంకటరమణ, రాజా, గంగ బాబు, సూర్యనారాయణ, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. మోడీ గో బ్యాక్ కార్యక్రమాన్ని తాళ్లరేవులో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి టి.ఈశ్వరరావు మాట్లాడారు. నరేంద్ర మోడీ రాష్ట్రంపై కక్ష కట్టినట్టుగా వ్యవహరిస్తూ, ప్రత్యేక హెూదా, విభజన హామీలు, విశాఖ రైల్వే జోన్ కి నిధులు ఇవ్వకుండా రాష్ట్రానికి అన్యాయం చేశారన్నారు. మన రాష్ట్రానికి తలమానికమైన విశాఖ ఉక్కును ప్రైవేటుపరం చేయడానికి సిద్ధమయ్యారన్నారు. అటువంటి ప్రధానమంత్రి విశాఖపట్నం విచ్చేస్తుంటే రాష్ట్రంలో ఉన్న అధికార, ప్రతిపక్ష పార్టీలు వ్యతిరేకించకపోగా ప్రసన్నం చేసుకోవడం కోసం తాపత్రయ పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వల్లు రాబాబు, దుప్పి అదృష్టదీపుడు, జవహర్, సింహాచలం, సత్యనారాయణ, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

హమాలీ మహాసభ జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి-సామర్లకోట

ఈ నెల 15న కడపలో జరిగే బేవరేజెస్ హమాలీ వర్కర్స్ యూనియన్ 4వ రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండలరావు పిలుపును ఇచ్చారు. శనివారం సాయంత్రం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రధానంగా హమాలీ వర్కర్లకు ఉద్యోగ భద్రత, కూలి రేట్ల పెంపు వంటి విషయాలపై మహాసభలో చర్చ జరుగుతుందని అన్నారు. కొన్ని సంవత్సరాలుగా రాష్ట్రంలోని 29 డిపోల్లో ఉన్న కార్మికులకు కూలి రేట్ల పెంపు ఒప్పందం ప్రకారం అమలు చేయాలని, అనేక దఫాలుగా ఉద్యమం చేపట్టినట్టు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వానికి అధిక ఆదాయం చేకూర్చే వాటిలో ఐఎంఎల్ డిపో ఒకటని వాటిలో పని చేసే కార్మికులకు మాత్రం తీవ్ర అన్యాయం జరుగుతోందని చెప్పారు. రాష్ట్రంలో 29 డిపోలకు గాను 18 డిపోల నుంచి ప్రతినిధులు హాజరవుతారని, గత మహా సభ నుంచి ఈ మహా సభకు మూడేళ్లకాలంలో జరిగిన పోరాటాలు, అనుభవాలను సమీక్షించి భవిష్యత్తు కార్యాచరణను రూపొందించుకోనున్నట్టు తెలిపారు. నూతన మద్యం పాలసీ విధానంలో రాష్ట్ర ప్రభుత్వం కార్మికులను అనేక భయాందోళనకు గురిచేసినా వాటిని ఎదుర్కొంటూ కూలి రేట్ల పెంపు ఒప్పందం కోసం అనేక ఉద్యమాలు చేసినట్టు చెప్పారు. ఈ కార్మికుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర మహాసభలను కార్మికులందరూ పాల్గొని మహా సభను జయప్రదం చేయాలని ఆయన లుపునిచ్చారు.

ఇళ్ల పట్టా మార్చేసిన కార్యదర్శి

ప్రజాశక్తి-గండేపల్లి


సూరంపాలెంలో ప్రభుత్వం ఒక మహిళకు మంజూరు చేసిన ఇళ్ల పట్టాను గ్రామకార్యదర్శి వేరేవ్యక్తికి సర్టిఫికెట్ ఇవ్వగా దానితో రిజిస్ట్రేషన్ చేయించిన ఉదంతంపై బాధితురాలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ఆమె విలేకరులకు ఈ ఉదంతాన్ని వివరించారు. సూరంపాలెం గ్రామానికి చెందిన అనంత లక్ష్మికి 1986లో అప్పటి రెవెన్యూ అధికారులు సర్వే నెంబరు1/12లో ప్లాట్ నెంబరు 9తో 0.03 సెంట్ల స్థలాన్ని ఇచ్చారు. గ్రామానికి చెందిన గెద్దాడ వీర్రాజు ఆ స్థలంలో పశువులను కట్టుకుంటామని చెప్పి ఖాళీ చేయయడం లేదు. దీనిపై కలెక్టర్‌కు స్పందనలో ఫిర్యాదు చేయగా అధికారులు వచ్చి విచారణ చేపట్టడంతో అసలు విషయం బయటపడిందన్నారు. అప్పటికే గ్రామ కార్యదర్శి వీర్రాజుకు ఖాళీ స్థలంగా సర్టిఫికెట్ చేసి ఇచ్చారని లక్ష్మి వాపోయారు. గ్రామ కార్యదర్శి ఇచ్చిన సర్టిఫికెట్ ఆధారంగా పెద్దాపురం సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్‌లో ఈ నెల పదో తేదీన రిజిస్ట్రేషన్ కూడా చేయించుకున్నారని తెలిపారు.

కార్టూన్ 'నిజం'



ఎప్పుడో పెట్టాం.. కావాలనే
ఎవరో హ్యాక్ చేశారని చెప్పండయ్యా..!!

నేడు కాకినాడకు డాక్టర్ సత్య ప్రసన్



ప్రజాశక్తి -కాకినాడ కార్పొరేషన్

కాకినాడ ఆహోబిల హస్పిటల్, అరుణాదిత్య ఎండోస్కోపీ విభాగ నైపుణ్యుడు డాక్టర్ ఎ.ఆదిత్య సత్యప్రసన్ ఆదివారం కాకినాడ చేరుకోనున్నారు. జపాన్‌లో ఎండోస్కోపి ఆల్ట్రాసౌండ్ విభాగంలో శిక్షణ పూర్తి చేసుకుని ఆయన కాకినాడ తిరిగి వస్తున్నారు.

నవోదయలో రూ.5.6 కోట్లతో పనులు



ప్రసంగిస్తున్న ప్రిన్సిపల్ రామిరెడ్డి

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం నవోదయ విద్యాలయలో రూ.5.60 కోట్ల వ్యయంతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టినట్టు నవోదయ ప్రిన్సిపల్ కె.రామిరెడ్డి అన్నారు. స్థానిక నవోదయ విద్యాలయలో శనివారం నిర్వహించిన పేరెంట్స్-టీచర్స్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రుల సహకారంతో ఈ విద్యాలయం దినదినాభివృద్ధి సాధిస్తోందన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రస్తుతం నవోదయ విద్యాలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను వివరించారు. ఈ విద్యాలయం ఉత్తమ ఫలితాలు సాధించడంలో మంచి గుర్తింపు పొందిందన్నారు. అనంతరం 2022-23 విద్యా సంవత్సరానికి సంబంధించి నూతన పిటిసి సభ్యులుగా 13 మంది తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను ఎంపిక చేశారు. ఈ సభలో పూర్వ విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ఈ సభలో వైస్ ప్రిన్సిపల్ డి.పరశురామయ్య ప్రసంగించారు.

లోక్ అదాలత్‌లో పలు కేసుల పరిష్కారం



పెద్దాపురంలో జాతీయ లోక్ అదాలత్

ప్రజాశక్తి - పెద్దాపురం, పిఠాపురం

పెద్దాపురం కోర్టు కాంప్లెక్స్‌లో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో 495 కేసులు పరిష్కారమయ్యాయి. ఇందులో సివిల్ కేసులు 3, క్రిమినల్ కేసులు 53, మోటార్ వెహికల్ కేసులు 4, బ్యాంకు కేసులు 27, చెక్కు బౌన్స్ కేసు 1, క్రిమినల్ చలానా కేసులు 407 ఉన్నాయి. వీటి నిర్వహణకు మూడు బెంచ్‌లు ఏర్పాటు చేశారు. మొదటి బెంచ్‌కు 7వ అదనపు జిల్లా జడ్జి నికిత ఆర్ అధ్యక్షత వహించగా సభ్యులుగా న్యాయవాది ఎంఎస్‌ఎన్.మూర్తి పాల్గొన్నారు. 2వ బెంచ్‌కు సీనియర్ సివిల్ జడ్జి వై.బెన్నయ్య నాయుడు అధ్యక్షత వహించగా సభ్యులుగా న్యాయవాది ఆర్‌వి.విజయలక్ష్మి పాల్గొన్నారు. 3వ బెంచ్‌కు అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి.హర్షవర్ధన్ అధ్యక్షత వహించగా సభ్యులుగా న్యాయవాది ఎం.రాంబాబు పాల్గొన్నారు.

పిఠాపురం పట్టణంలోని కోర్టుల ఆవరణలో నిర్వహించిన జాతీయ లోక్‌అదాలత్‌లో 302 కేసులను పరిష్కరించినట్టు 12వ అదనపు జిల్లా జడ్జి ఎ.వాసంతి తెలిపారు. తొలుత జిల్లా కోర్టు కాంప్లెక్స్‌లో కక్షిదారులతో న్యాయ విజ్ఞాన అవగాహన సదస్సు నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న కోర్టు కేసులను ఇరు పక్షాలు రాజీ మార్గం ద్వారా పరిష్కరించుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ లోక్ అదాలత్ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి కె.మాధవి, జూనియర్ సివిల్ జడ్జి ఎం.వెంకటేశ్వరరెడ్డి, అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎం.సుధారాణి, జిల్లా కోర్టుల ఎపిపి అనిశెట్టి కాశీ విశ్వనాథ రెడ్డి, ఎజిపి సాకా నాగేశ్వరరావు, బార్ అధ్యక్షులు మేరుగ రాజారావు తదితర న్యాయ వాదులు పాల్గొన్నారు.

విషాదం.. కలకలం..



ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

తాడేపల్లిగూడెంలోని కడియద్ద బాణాసంచా తయారీ కేంద్రంలో జరిగిన ప్రమాద ఘటన ఉమ్మడి జిల్లాలో పలు కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. జగ్గంపేట, నల్లజర్ల మండలాల్లో రెక్కాడితే గానీ డొక్కాడని కుటుంబాల నుంచి కొందరు బాణాసంచా తయారీ కర్మాగారంలో అక్కడికి ఉపాధి కోసం వెళ్లారు. గంధకం, పొటాష్, సురేకారం అధికంగా నిల్వ ఉంచడంతో భారీ విస్ఫోటనం జరగటంతో భారీ ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో ఉపాధి కోసం పొట్టచేత పట్టుకుని వెళ్లిన కూలీలు అగ్నికీలలకు ఆహుతై మృత్యువాత పడ్డారు. కేవలం 15 కేజీల మేర పేలుడు పదార్థం మాత్రమే తయారు చేసేందుకు అనుమతి పొందినప్పటికీ తయారీ కేంద్రం యజమాని 100 కేజీలకు పైగా పేలుడు పదార్థం తయారు చేస్తుండటంతో ఈ సంఘటన సంభవించిందని ప్రాథమికంగా తెలుస్తోంది. రాత్రి వేళ జరిగిన ఈ పేలుడు దాటికి శరీర భాగాలు ఎగిరి 300 మీటర్ల అవతల పడినట్లు తెలుస్తోంది. తయారీ కేంద్రాలపై అధికారుల పర్యవేక్షణ లేకపోవటమే ఈ దుస్థితికి కారణమని బాధిత కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. తయారీ కేంద్రాల లోపల కనీస రక్షణ చర్యలు లేకపోవటంతో ప్రమాద తీవ్రత అధికంగా ఉందని తెలుస్తోంది. సంబంధితాధికారులు ఇప్పటికైనా బాణా సంచా తయారీ కేంద్రాలపై పర్యవేక్షణ పెంచాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

రాజమహేంద్రవరంలో బ్లేడ్ బ్యాచ్ కలకలం

రాజమహేంద్రవరంలో ఓ యువకుడిపై బ్లేడ్ బ్యాచ్ వ్యక్తులు దాడి చేసి నగదు, సెల్ఫోన్ పట్టుకుపోయారు. ప్రతిఘటించిన యువకునిపై ఇనుపరాడ్లతో దాడి చేసి గాయపర్చిన ఘటనతో నగరం ఉలిక్కిపడింది. నగరంలోని సీతంపేటకు చెందిన మెకానిక్ ఎం.లక్ష్మణ్ బుధవారం రాత్రి సెకండ్ షో సినిమాకు నుంచి తిరిగి ఇంటికి వెళ్తుండగా అతన్ని వెంబడించి సెల్ ఫోన్, నగదు లాక్కుని బ్లేడ్ బ్యాచ్ ముఠా పరారైనట్లు వార్త దావానలంలా వ్యాపించింది. సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం జరిగింది. ఈ నేపథ్యంలో ప్రజాప్రతినిధులు స్పందించి పోలీసు శాఖను అప్రమత్తం చేయాలని పలువురు సోషల్ మీడియా వేదికగా తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. గతంలోనూ ఇటువంటి ఘటనలు జరిగిన నేపథ్యంలో ఈ వార్త మరింత కలవరానికి గురి చేసింది. ఈ సంఘటనలో పోలీసులు స్పందించిన తీరు భిన్నంగా ఉంది. థియేటర్లో సినిమాకు వెళ్లి, తిరిగి వస్తున్న సమయంలో అన్నపూర్ణ ఆసుపత్రి సమీపంలో ద్విచక్ర వాహనం నుంచి కింద పడిపోగా ముఖం, నోటికి తీవ్ర గాయాలైనట్లు ప్రకటనలో తెలిపారు. అయితే ప్రజలు ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

రైలు ప్రయాణికుల నిరీక్షణ

గూడ్స్ రైలు ప్రమాదం నేపథ్యంలో జిల్లా మీదుగా వెళ్లే రైళ్ల రద్దు ఫలితంగా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. జిల్లా మీదుగా వెళ్లే 9 రైళ్లను పూర్తిగా రద్దు చేయగా మరో 3 పాక్షికంగా రద్దుచేశారు. అనంతరం విజయవాడ నుంచి రైల్వే ఉన్నతాధికారులు హుటాహుటిన చర్యలు చేపట్టడంతో 7 గంటల అనంతరం రైళ్ల సర్వీసులను పునరుద్ధరించారు. దీంతో ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. కాకినాడ, రాజమహేంద్రవరం జిల్లాల నుంచి ఉద్యోగులు, సాధారణ ప్రయాణికులు విజయవాడ, విశాఖపట్నం తదితర ప్రాంతాలకు ప్రతి రోజూ రాకపోకలు సాగిస్తుంటారు. ఈ ప్రమాదం నేపథ్యంలో రైళ్ల సర్వీసులు రద్దు చేయడంతో జిల్లాల్లోని బస్టాండ్లలో ఒక్కసారిగా రద్దీ పెరిగింది. బస్సులు కిటకిట లాడాయి. ప్రయాణికుల అవసరాలకు తగ్గట్లు బస్సు సర్వీసులు అందుబాటులో లేకపోవటంతో అత్యధిక మంది ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించారు. అదనపు ఛార్జీలు వెచ్చించి తమ గమ్యస్థానాలకు చేరుకున్నారు. మరో వైపు రైల్వే స్టేషన్లలో సైతం తీవ్ర రద్దీ నెలకొంది. సర్వీసులు పునరుద్ధరణ అనంతరం సాధారణ స్థితి నెలకొంది.

ప్రధాని మోదీ రాకపై జిల్లాలో నిరసనల సెగ

ప్రధాని మోడీ రాకపై నిరసనలు మిన్నంటాయి. అభివృద్ధి కార్యక్రమ శంకుస్థాపనకు ప్రధాని నరేంద్ర మోడీ శనివారం విశాఖ చేరుకుని బహిరంగ సభ నిర్వహించిన విషయం విదితమే. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన హామీలను అమలుకు నోచుకోలేదు. దీంతో ప్రధాని పర్యటన రాక నేపథ్యంలో ప్రభుత్వ ఖజానా సొమ్ము వెచ్చించడం, లక్షలాది మంది ప్రజలను సభకు తరలించేలా ఏర్పాట్లు చేయటం పలు విమర్శలకు దారి తీసింది. ప్రభుత్వ తీరును ఎండగట్టడంతో పాటు రాష్ట్రానికి మోడీ ఏమి చేయ చూపించారంటూ సిపిఎం ఆధ్వర్యంలో ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసనలు చేపట్టారు. సిపిఐ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేసి ఆందోళనలు వ్యక్తం చేశారు.


సాయం అందిస్తున్న శివన్నారాయణ

వ్యాధిగ్రస్తునికి కుడుపూడి సాయం

ప్రజాశక్తి - తాళ్లరేవు

ఉప్పంగల గ్రామంలో చెందిన కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న నిరుపేద కుటుంబానికి చెందిన ముడికి అమీర్ కుమార్‌కు వైసిపి రాష్ట్ర నాయకులు కుడుపూడి శివన్నారాయణ ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా రూ.20 వేల నగదు సాయం అందజేసి శివన్నారాయణ తన మానవత్వాన్ని చాటారు. రెండేళ్లుగా కిడ్నీ వ్యాధితో తీవ్ర ఇబ్బందులు పడుతున్న అమీర్ కుమార్ కిడ్నీ మార్పిడి నిమిత్తం కాకినాడ ట్రస్ట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. అమీర్ కుమార్ తల్లి నూకరత్నం కుమారుడికి కిడ్నీ దానం చేస్తున్నారు. ఈ శస్త్ర చికిత్సకు అధిక మొత్తంలో ఖర్చు అవుతుందని కుటుంబ సభ్యులు తెలిపారు. తన కుమారుడు అమీర్ కుమార్ ట్రక్కు డ్రైవర్‌గా పని చేస్తూ కుటుంబాన్ని పోషించేవాడని, కిడ్నీ పాడవడంతో ఉపాధి కోల్పోయాడని, దీంతో తమ కుటుంబం ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తండ్రి బాలకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. మరింత మంది దాతలు ముందుకు వచ్చి బాధితుని ఆదుకోవాలని శివన్నారాయణ కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు దడాల సువర్ణలత, కుడుపూడి శ్రీనివాస్, ఉప్పొంగల గ్రామ పెద్ద జి.బాలకృష్ణ, క్రాంతి కుమార్ పాల్గొన్నారు.

హౌసింగ్ జనసేన పోరాటం

ప్రజాశక్తి-పెద్దాపురం

నియోజకవర్గ పరిధిలో ఇల్లు లేని పేదలకు ప్రభుత్వం ద్వారా చేపట్టిన కాలనీలు, ఇళ్ల నిర్మాణాల అక్రమాలపై జనసేన పార్టీ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు పరిశీలన జరిపి పోరాటం చేస్తామని జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి తుమ్మల రామస్వామి (బాబు) అన్నారు. పార్టీ నాయకులు చిటికెల నారాయణమూర్తి స్వగృహంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెద్దాపురం పట్టణ పరిధిలో గతంలో నిర్మించిన టిడ్కో ఇళ్ల లబ్ధిదారులకు నేటికీ గహాలు అప్పగించకపోవడం అన్యాయమన్నారు. 3312 మంది గృహ లబ్ధిదారుల్లో 600 మందికి తాళాలు ఇచ్చామని, 100 కుటుంబాలు కాపురం ఉంటున్నాయని అధికారులు చెప్పటం విడ్డూరంగా ఉందన్నారు. అధిక వడ్డీలకు అప్పుచేసి తమ వాటా సొమ్ము చెల్లించిన లబ్ధిదారులు అప్పులకు వడ్డీలు చెల్లించలేక, అద్దె ఇళ్లల్లో ఉంటూ అద్దెలు చెల్లించలేక అవస్థలు పడుతున్నారన్నారు. ఇల్లు లేని పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మిస్తామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం పేదలకు వారి గ్రామాల్లో ఇళ్ల స్థలాలు ఇవ్వలేదన్నారు. తూర్పు పాకలు, కాండ్రకోట తదితర 10 గ్రామాల ప్రజలకు 12 కిలోమీటర్ల దూరంలోని రామేశంపేట వద్ద స్థలాలు ఇచ్చారన్నారు. చదలాడ, గోరింట తదితర గ్రామాల ప్రజలకు వడ్లమూరులో స్థలాలు ఇచ్చారన్నారు. తమ స్వగ్రామాల్లో పనులు చేసుకునే లబ్ధిదారులు మరో గ్రామంలో నివాసం ఎలా ఉంటారన్నారు. ఈ సమావేశంలో జనసేన నాయకులు సుంకర కృష్ణవేణి, కటారి శ్రీను, చిటికెల నారాయణమూర్తి, ఒబిలిశెట్టి గణేష్, పిట్టా జానకి రామయ్య, సరోజ వాసు, రాజన్న, నాగబాబు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు


మత్స్యకారులను అదుపులోకి తీసుకున్న దృశ్యం

మెరైన్ పోలీసుల అదుపులో శ్రీలంక మత్స్యకారులు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

చేపల వేటగా కొనసాగిస్తూ అనుకోకుండా శ్రీలంకకు చెందిన 11 మంది మత్స్యకారులు భారత సముద్ర జలాల్లోకి ప్రవేశించినట్లు కాకినాడ వాకలపూడి చెందిన మెరైన్ సిఐ సుమంత్ తెలిపారు. రెండు బోట్లలో చేపల వేట కొనసాగిస్తున్న వీరిని కోస్ట్ గార్డ్ సిబ్బంది గుర్తించారు. వీరిని పట్టుకుని మెరైన్ పోలీసులకు అప్పగించడంతో వారి వద్ద నుంచి రెండు ఫిషింగ్ బోట్లు, చేపలను స్వాధీనం చేసుకున్నట్లు సిఐ తెలిపారు. దీనిపై దర్యాప్తు చేస్తున్నామని పూర్తి వివరాలు ఆదివారం వెల్లడిస్తామని సిఐ తెలిపారు.

వరకట్నం వేధింపులపై కేసు

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

అదనపు వరకట్నం వేధింపులపై అంగర పోలీసులు కేసు నమోదు చేశారు. శనివారం ఎస్ఐ సంపత్ కుమార్ తెలిపిన వివరాలివి.. టేకి గ్రామానికి చెందిన నులుకుర్తి గౌరీ అలియాస్ గ్రేసికి కర్ణాటక రాష్ట్రం ముస్తూర్ క్యాంపునకు చెందిన నులుకుర్తి ఆనందరావుతో 2016లో వివాహం జరిగింది. వివాహ సమయంలో 4 తులాల బంగారం, రూ.5 లక్షలు నగదు కట్నంగా ఇచ్చారు. అదనపు కట్నం కోసం భర్త ఆనందరావు, అత్త రత్నం, మామ శ్రీనులు గ్రేసిని వేధిస్తున్నారు. ఈ విషయంపై గ్రామ పెద్దల్లో పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ పరిష్కారం కాలేదని బాధితురాలు ఫిర్యాదులో పేర్కొన్నారు. గత నెల 31న భర్త ఆనందరావు, మామ శ్రీను,లు టేకి గ్రామం వచ్చి తన రెండవ కుమారుడిని కర్ణాటక రాష్ట్ర తీసుకు వెళ్లారని గ్రేసి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ తెలిపారు.

అగ్ని ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి -కాట్రేనికోన

ప్రమాదవశాత్తు ఇల్లు దగ్ధం కావడంతో వ్యక్తి మృతి చెందాడు. వివరాలు ఇవి.. శుక్రవారం రాత్రి కాట్రేనికోన పంచాయతీ పరిధిలో జిల్లేలవారి పేటకు చెందిన నేలపాటి శ్రీను తన ఇంటిలో ఫ్రిజ్ పై కొవ్వొత్తి వెలిగించి నిద్రించాడు. కొవ్వొత్తి పూర్తిగా వెలిగిన తరువాత ఫ్రిజ్ కు మంటలు వ్యాపించాయి. దీనితో ఫ్రిజ్ నుంచి గ్యాస్ లీకవడంతో డాబా పాక్షికంగా దగ్ధమైంది. ఆ మంటలలో శ్రీను తీవ్ర గాయాల పాలయ్యాడు. శ్రీనును అమలాపురం కిమ్స్ కు తరలించారు. అక్కడ నుంచి మెరుగైన వైద్యం కోసం కాకినాడ జిజిహెచ్ కు తరలించారు. చికిత్స పొందుతూ శ్రీను శనివారం మృతి చెందాడు. కాట్రేనికోన ఎస్ఐ టి.శ్రీనివాస్ కేసు నమోదు చేశారు. దర్యాప్తు చేస్తున్నారు.


శిక్షణ ఇస్తున్న అధికారులు

రబీకి ప్రణాళికలు అవసరం

ప్రజాశక్తి-రౌతులపూడి

రబి సీజన్‌కు సంబంధించి ముందస్తు ప్రాణాళికలు సిద్ధం చేసుకోవాలని ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ఎలియాజర్ అన్నారు. శనివారం మండల కేంద్రమైన రౌతులపూడిలో కొరుప్రోలు వరహాలబాబు వ్యవసాయ క్షేత్రంలో ప్రకృతి వ్యవసాయకునికి సంబంధించి కోటనందూరు, తొండంగి, శంఖవరం, రౌతులపూడి మండలాలకు సంబంధించి రైతులతో సమావేశం నిర్వహించారు. డైసూయిగ్ నిర్వహణపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ప్రకృతి వ్యవసాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని ప్రభుత్వం అందిస్తున్న పథకాలను రైతులకు విరివిగా తెలియజేసి ఎక్కువ మొత్తంలో రైతులు పకతి వ్యవసాయాము చేపట్టేలా దృష్టి సారించాలని సిబ్బందిని ఆదేశించారు. డి.వరలక్ష్మి. అనంత కుమార్. పి వీ వి సత్యనారాయణ ప్రకతి వ్యవసాయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఉత్సాహంగా ఉద్యోగుల వనభోజనాలు

ప్రజాశక్తి-గండేపల్లి

గండేపల్లిలో మండల పరిషత్ ఆధ్వర్యంలో ఉద్యోగుల కార్తీక వనసమారాధన శనివారం ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జగ్గంపేట ఎంఎల్ఎ జ్యోతుల చంటిబాబు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ముందుగా ఎంఎల్ఎ ఉసిరి చెట్టు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, ఈ వన సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చలగళ్ల దొరబాబు, వైస్ ఎంపిపి కుంచే రాజా, వైసిపి మండల అధ్యక్షుడు కందుల చిట్టిబాబు, కేతిన బాబి, ఒబిన్ని వీరబాబు, అడబాల ఆంజనేయులు, జాస్తి వసంత్, మద్దిపట్ల రామకృష్ణ, ఎంపిడిఒ రామన్, తహాశీల్దారు చిన్నారావు, వైద్యాధికారి సౌమ్య, ఎఒ సద్గురుమూర్తి, ఎపిఎం సన్యాసిరావు, గ్రామకార్యదర్శులు, పాల్గొన్నారు. అనంతరం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విజేతలకు ఎంఎల్ఎ చేతుల మీదుగా బహుమతులు అందచేశారు.

ఆలోచనా విధానంలో మార్పు రావాలి

ప్రజాశక్తి-గండేపల్లి

సమస్య పట్ల మనిషి స్పందించే విధానాన్ని బట్టి పరిష్కారం ఉంటుందని, ఆలోచనా విధానాన్ని మారిస్తే సమస్య పరిష్కారం సులభం అవుతుందని ప్రఖ్యాత మానసిక వైద్యులు, బిసి.రాయ్ జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ కర్రి రామారెడ్డి అన్నారు. స్థానిక సూరంపాలెం ఆదిత్య కళాశాలలో జరిగిన స్పందన ఈదా ఇంటర్నేషనల్ ఫౌండేషన్ వారి ట్రెండ్స్, గురుస్పందన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సంస్థ ముఖ్యంగా ఆత్మహత్యలు లేని భారత దేశం కోసం చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. క్షణికావేశంలో ఎందరో తమ విలువైన జీవితాలను అర్ధాంతరంగా ముగిస్తున్నారని, ఇది విచారకరమన్నారు. అధిక ఒత్తిడికి లోనవుతున్న వారే ఇలా ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, వారి ఆలోచనా ధోరణిని మారిస్తే ఆత్మహత్య భావాన్ని తొలగించవచ్చన్నారు. ఏయే కారణాల ద్వారా ఆత్మహత్యలకు పాల్పడుతున్నారో ఆయన వివరించారు. ఆదిత్య విద్యా సంస్థల ఛైర్మన్, మాజీ ఎంఎల్‌సి డాక్టర్ ఎన్.శేషారెడ్డి మాట్లాడుతూ విలువైన జీవితాన్ని అర్ధాంతరంగా ముగించద్దని, సమస్యను సమర్థవంతంగా ఎదుర్కొని పరిష్కరించుకోవాలన్నారు. స్పందన ఈదా ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఛైర్మన్ ఈదా శామ్యూల్ రెడ్డి తాను ఏర్పాటు చేసిన ఈ సంస్థ ద్వారా సమాజంలో కలవర పెడుతున్న ఆత్మహత్యల అంశాన్నే ముఖ్యంగా ఎంచుకున్నామని, ఓటమి పాలైన వ్యక్తి నిరాశతో కుంగిపోకుండా స్ఫూర్తిని పొంది తమ లక్ష్యాన్ని సాధించేలా చేయాలన్నారు. సమాజంలో ఉన్నత స్థానంలో ఉన్న గురువులను తమ యజ్ఞంలో పాలు పంచుకునేలా చేయాలనే లక్ష్యంతో టీచర్స్ రిలేషన్‌షిప్ ఇన్ ఎడ్యుకేటింగ్ ఫర్ నేషన్ డెవలప్‌మెంట్ అనే కార్యక్రమం ఏర్పాటు చేసి ఉత్తమ భావాలున్న టీచర్లను గురుస్పందన పేరుతో గౌరవిస్తున్నామన్నారు. విద్యార్థుల్లో విలువలతో కూడిన ఉత్తమ భావాలను ఉపాధ్యాయులు మాత్రమే పెంచగలరన్నారు. అటువంటి ఉపాధ్యాయులకు సత్కరించడం ముదావహమన్నారు. సభాధ్యక్షులు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయులు తోటకూర సాయి రామకృష్ణ కార్యక్రమంనిర్వహించారు. ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ సుగుణ, రాజమహేంద్రవరం జైళ్ల శాఖ సూపరింటెండెంట్ ఎస్.రాజారావు ఉపాధ్యాయులకు గురుస్పందన పురస్కారాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయులు చిలుకూరి శ్రీనివాసరావు, ఎస్ఐఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రసాద్, జానకిరామ్, జి.రాజేశ్వరరావు, వై.కాశీవిశ్వం, చిరంజీవి, టివివి.సత్యనారాయణ, రాహుల్, కిషోర్ కుమార్ పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

ప్రజాశక్తి-కాకినాడ

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని ఎంఎల్‌సి ఐ.వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక కాకినాడలోని జెఎన్‌టియుకెలో బుధవారం నేస్తం ఫౌండేషన్ మహేంద్ర ఫైనాన్స్ సహకారంతో జెవివి యూనిట్ల సంయుక్త ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. జరిగింది. ఈ కార్యక్రమంలో జెవివి రాష్ట్ర అధ్యక్షులు రాహుల్, జెవివి తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి శ్రీనాథ్ మాట్లాడుతూ రోజు రోజుకు నాశనం అవుతున్న పర్యావరణాన్ని మొక్కలను నాటడం ద్వారా కాపాడాలని కోరారు. పర్యావరణానికి హాని చేసేటువంటి వాయువుల ఉద్గారాన్ని ప్రజలందరూ తగ్గించాలని, తద్వారా ఓజోన్ పొరను సంరక్షించాలని అన్నారు. నేస్తం ఫౌండేషన్ కో- ఆర్డినేటర్ మీన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలను నాటినట్టు చెప్పారు. ప్రతి పౌరుడూ తమ వంతు బాధ్యతగా మొక్కలను నాటడంతో పాటు వాటి సంరక్షణా బాధ్యతను తీసుకోవాలన్నారు. అప్పుడే వాతావరణ సమతుల్యత ఏర్పడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహేంద్ర ఫైనాన్స్ ఉద్యోగులు ప్రసాద్ రావు, వీరబాబు, వినోద్ కుమార్, వెంకటేష్, శ్రీనివాస్, శివప్రసాద్, వేణుగోపాల్, జెవివి సభ్యులు మురళీ గుప్తా, రాజేష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.


దయాల్ చిత్రపటం వద్ద జోహార్లు అర్పిస్తున్న నేతలు

దయాళ్ సేవలు ఆదర్శనీయం

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని గుమ్మిలేరుకు చెందిన యుటిఎఫ్ మాజీ నేత, రిటైర్డ్ ప్రధాన ఉపాధ్యాయులు, నామాల దయాళ్ సేవలు ఆదర్శనీయమని పలువురు అన్నారు. ఆయన ద్వితీయ వర్ధంతి సందర్భంగా శనివారం స్థానిక యుటిఎఫ్ హోమ్ నందు ప్రభుత్వ పెన్షనర్స్ సంఘం, మండల యుటిఎఫ్ సంఘం ఆధ్వర్యంలో సంతాప సభ నిర్వహించారు ముందుగా దయాళ్ దంపతుల చిత్రపటానికి వివిధ సంఘాల నేతలు కుటుంబ సభ్యులతో కలిసి పూలమాలలు వేసి, జోహార్లతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రిటైర్డ్ పెన్షనర్స్ సంఘానికి, యుటిఎఫ్ సంఘానికి దయాళ్ లేని లోటు తీర్చలేనిదన్నారు. ఈయన పదవీ కాలంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడుగా అవార్డుతో పాటు ఎన్నో ప్రాంతీయ అవార్డులను పొంది యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శిగాను చేసి పలువురి మన్ననలు పొందారన్నారు. వత్తిలో చివరగా మండలంలోని నర్సిపూడి ప్రధాన పాఠశాల నందు ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎంగా చేస్తూ పదవి విరమణ పొందారన్నారు. అలాగే పెన్షనర్స్ సంఘంలో చేరి చివరి శ్వాస వరకు సంఘ సభ్యుల ఉన్నతికి కషి చేశారన్నారు. కార్యక్రమంలో పెన్షనర్స్ సంఘ నేతలు సిహెచ్.వెంకటేశ్వరరావు, జి.సత్యనారాయణ , సత్తిపండు, యుటిఎఫ్ నేతలు వైవివి.రమణ, అద్దరి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

'ఆదిత్య'లో ఉపాధ్యాయులకు సత్కారం

ప్రజాశక్తి -మండపేట


ఉపాధ్యాయులను సత్కరిస్తున్నశేషారెడ్డి తదితరులు

తూర్పుగోదావరి జిల్లా సూరంపాలెం ఆదిత్య విద్యా సంస్థల ప్రాంగణంలో జిల్లాకు చెందిన ఉపాధ్యాయులను శనివారం సత్కరించారు. స్పందన 'ఈదా' ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో టీచర్స్ రిలేషన్ షిప్ ఇన్ ఎడ్యుకేషన్ ఫర్ నేషనల్ డెవలప్‌మెంట్‌లో భాగంగా ట్రెండ్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులుగా విద్యార్థుల సర్వతో ముఖాభివద్ధికి సేవాలందిస్తూ జనవిజ్ఞాన వేదిక కార్యకర్తలుగా సామాజిక సేవలు అందిస్తున్న మండపేటకు చెందిన ఉపాధ్యాయులు గండి స్వామి ప్రసాద్, పడాల రామచంద్రారెడ్డి, బొమ్మిడి రాజేంద్రలను ఫౌండేషన్ చైర్మన్ ఈదా శామ్యూల్ రెడ్డి, ఆదిత్య విద్యా సంస్థలు ఛైర్మన్ నల్లమిల్లి శేషారెడ్డిలు సత్కరించి మెమెంటో, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఉపాధ్యాయులను జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ చల్లా రవికుమార్, జనవిజ్ఞాన వేదిక కోనసీమ జిల్లా అధ్యక్షులు జె.సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి కెవివి.సత్యనారాయణ, యుటిఎఫ్ .రాష్ట్ర కౌన్సెలర్ కె.గోపాలకష్ణ రెడ్డి, మండపేట శాఖ అధ్యక్షుడు కె.సూర్య ప్రకాష్, కార్యదర్శి ఎమ్.శ్రీనివాస్ తదితరులు అభినందించారు.

14 నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి -కపిలేశ్వరపురం

మండల కేంద్రమైన కపిలేశ్వరపురం అంగర శాఖ గ్రంథాలయంలో ఈనెల 14నుంచి 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించ నున్నట్లు గ్రంథాలయాధికారి డి.శివ కుమారి తెలిపారు. శనివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తారన్నారు. కార్యక్రమంలో భాగంగా .14న వందన సమర్పణతో వారోత్సవాలు ప్రారంభమవుతాయన్నారు. 15న పుస్తక ప్రదర్శన,16న వ్యాసరచన పోటీలు, 17న పాఠకులను చేర్పించడం, 18న ఉద్యమకారులపై పాఠకులకు వివరించడం, 19న మహిళా దినోత్సవం, 20న విజేతలకు బహుమతి ప్రదానంతో గ్రంథాలయ వారోత్సవాలు ముగుస్తాయన్నారు. గ్రంథాలయ వారోత్స వాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో సర్పంచ్ సాకా శ్రీనివాస్ సచివాలయ సిబ్బంది సతీష్, మల్లేష్, గ్రంథాలయ పాలకురాలు శివకుమారి పోస్టర్ ఆవిష్కరించారు. **కాట్రేనికోన** ఈనెల 14 నుంచి 20 వరకు జరగనున్న గ్రంథాలయ వారోత్సవాలను విజయవంతం చేయాలని కందికుప్ప శాఖా గ్రంథాలయాధికారి వి.శ్రీహరిరావు పిలుపునిచ్చారు.

గ్యాస్ బండపై అదనపు ఛార్జీల వసూలు

తహశీల్దార్‌కు ఫిర్యాదు

ప్రజాశక్తి -రామచంద్రపురం

ఒకవైపు సామాన్యుడు భరించలేనంత ధర గ్యాస్ సిలిండర్ పెరగడంతో సామాన్యులు ఆందోళన చెందుతుండగా అదనపు ఛార్జీలు ప్రతి సిలిండర్ కి రూ.70 వసూలు చేయడంపై ఎంపిపి అంబటి భవాని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆమె విలేకరులతో మాట్లాడుతూ 2012లో రూ.414 ఉన్న గ్యాస్ సిలిండర్ ధర ప్రతి ఏట పెరుగుతూ నేడు రూ.1100 కు చేరుకుందన్నారు. అయితే వినియోగదారుడు రవాణా ఛార్జీలు అందులో కలిపి చెల్లిస్తుండగా మళ్లీ డెలివరీ బాయ్ కు అదనంగా రూ.70 లు డెలివరీ ఛార్జీలు కింద వసూలు చేస్తున్నారని వినియోగదారుడు రెండుసార్లు డెలివరీ ఛార్జీలు చెల్లించవలసి వస్తుందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని 20 కి.మీ లోపు డెలివరీ ఛార్జీలు తీసుకోరాదని నిబంధనలకు విరుద్ధంగా అదనపు వసూలు నిలిపివేయాలని ఆమె రామచంద్రపురం తాసిల్దార్ పి.తేజేశ్వర్ రావుకు ఫిర్యాదు చేసినటు విలేకరులకు తెలిపారు. ఛార్జీలు వసూళ్ల వెంటనే నిలిపివేయాలని ఆమె కోరారు.

సచివాలయ ఉద్యోగుల ఆర్థిక సాయం

ప్రజాశక్తి -కాట్రేనికోన

కాట్రేనికోన సచివాలయ ఉద్యోగులు అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి ఆర్థికసాయం అందజేశారు. కొత్తపేట పంచాయతీ అరుంధతి పేటకు చెందిన చిర్రా ప్రకాశరావు రాజమహేంద్రవరంలో వార్డు వెల్ఫేర్ అసిస్టెంట్‌గా పని చేస్తు పక్షవాతానికి గురయ్యాడు. రెండు కాళ్లు చచ్చుబడిపోయాయి. కాట్రేనికోన సచివాలయ ఉద్యోగులంతా కలిసి రూ.35 వేలు సమకూర్చారు. కాట్రేనికోన ఎంపిడిఒ కామేశ్వరరావు చేతులు మీదుగా శనివారం ప్రకాష్‌కు అందజేశారు.

శ్వాసకోశ వ్యాధులపై అవగాహన ర్యాలీలు

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లాలో వేర్వేరు చోట్ల ప్రపంచ న్యుమోనియా దినోత్సవం సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తూ శనివారం అవగాహనర్యాలీలు నిర్వహించారు.

ఉప్పలగుప్తం భీమనపల్లి, ఎస్.యానాం పిహెచ్‌సిల ఆధ్వర్యంలో శనివారం ప్రపంచ న్యూమోనియా దినోత్సవ ర్యాలీలను గ్రామాల్లో నిర్వహించారు. వైద్యాధికారులు దివ్య, ప్రసన్న, ఎంఎం.శిరీష, బిఎల్ సుధలు 0-5 సత్సరముల పిల్లల్లో వచ్చేశ్వాస కోశ వ్యాధుల పై అవగాహన కల్పించారు. పుట్టిన 6 వారాలకు, 0-14 వారాలకు, 0-9 నెలలకు న్యూమోనియా వ్యాధి రాకుండా పిసివి ఇంజక్షన్ చేయించాలన్నారు. ఈ వాక్సిన్ అన్ని పిహెచ్‌సిల్లో అందుబాటులో ఉంటుం దని చెప్పారు. ఆరోగ్య విస్తరణాధికారులు విప్పర్తి వరప్రసాద్, సిబ్బంది, ఆశ, అంగన్ వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మామిడికుదురు(పి.గన్నవరం) కె.ముంజవరం శివారు కతారులంక నందు నాగుల్లంక పిహెచ్‌సి ఆధ్వర్యంలో ప్రపంచ నిమోనియా దినోత్సవం సందర్భంగా శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నాగుల్లంక వైద్యాధికారి కె.సుబ్బరాజు మాట్లాడుతూ ఐదేళ్ల లోపు పిల్లలు అందరికీ నిమోనియా సోకే అవకాశం ఉందని వ్యాధి సోకకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వ్యాధి నిరోధకానికి ముందస్తుగా పిసివి ఇంజక్షన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్‌లో భాగంగా 40 మందికి చికిత్స నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ టి.గణేశ్, సిహెచ్ఒ ఎమ్.రవికుమార్, దుర్గాబాయి, మరియమ్మ తదితరులు పాల్గొన్నారు. **ఆలమూరు** చిన్నారుల్లో అధికంగా వ్యాప్తి చెందే న్యుమోనియా వ్యాధిపై జాగ్రత్తగా ఉండాలని పిహెచ్‌సి వైద్యాధికారులు డాక్టర్ ఆర్.సుదర్శన్ బాబు, డాక్టర్ పి.భవాని శంకర్ అన్నారు. శనివారం పెదపళ్ళ పిహెచ్‌సి పరిధిలో న్యుమోనియా లక్షణాల గుర్తింపు కోసం వారి ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ రాజు అక్కుల, ఆరోగ్యశాఖ సిబ్బంది, ఏఎన్ఎం లు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

జాతీయ సదస్సుకు 'కోనసీమ' నుంచి ఇద్దరి ఎంపిక

ప్రజాశక్తి -మండపేట

జాతీయ గ్రామీణ ఉపాధి పథకం అమలుతో పాటు గ్రామాభివద్ధికి విశేష కషి చేసిన ఏడిద సర్పంచ్ బూరిగ ఆశీర్వాదం, గ్రామ కార్యదర్శి ఉండమట్ల వీర్రాజులు కేంద్రప్రభుత్వం నిర్వహించే జాతీయ సదస్సుకు ఎంపికయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏడుగురిని ఈ సదస్సుకు ఎంపిక చేయగా డాక్టర్ బిఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా నుంచి ఏడిద గ్రామం ఎంపికైంది. వైసిపి ప్రభుత్వం అమలు చేస్తున్న సుస్థిరమైన అభివద్ధి ప్రగతి లక్ష్యాల సాధనలో భాగంగా పేదరికం లేని గ్రామ పంచాయతీల స్థాపన ధ్యేయంగా ఈ సదస్సు ఈనెల 14 నుంచి 16వ తేదీ వరకు కేరళ రాష్ట్రంలోని కొచ్చిన్ లో కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తోంది. ఉపాధి హామీ పథకం నేషనల్ కాన్ఫరెన్స్ పేరిట నిర్వహించే ఈ సదస్సుకు రాష్ట్రం నుంచి ఏడుగురు ఎంపికయ్యారు. మండపేట మండలం ఏడిద సర్పంచ్ బూరిగ ఆశీర్వాదం, కార్యదర్శి ఉండమట్ల వీర్రాజులు ఈ సదస్సుకు హాజరుకానున్నారు జిల్లా నుంచి వీరు ప్రాతినిధ్యం వహించనున్నారు. అలాగే పశ్చిమగోదావరి జిల్లా జెడ్‌పిఛైర్మన్ కావూరి శ్రీనివాస్, అదే జిల్లాకు చెందిన సిఇఒ కెవిఎస్ఆర్.రవి కుమారులు ఎంపిక అయ్యారు. కష్ణాజిల్లా సిఇఒ జి.శ్రీనివాసరావు, అనంతపురం జిల్లా జెడ్‌పి చైర్మన్ గిరిజమ్మ, అనంతపురం జిల్లా గొల్ల పంచాయతీ కార్యదర్శి కె.హేమలత, అనంతపురం వజ్రకరూర్ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి మౌలాలిలతోపాటు ఏడిద సర్పంచ్ కార్యదర్శులు పాల్గొననున్నారు. వీరు జాతీయ సదస్సుకు వెళ్లడం పట్ల ఎంపిడిఒ ఐదం రాజు, ప్రభుత్వ ఉద్యోగులు, కార్యదర్శులు హర్షం వ్యక్తం చేశారు.

వెంకన్న సన్నిధిలో మంత్రి విశ్వరూప్

ప్రజాశక్తి-అమలాపురం


స్వామివారి ఆలయంలో విశ్వరూప్

గుండెకు బైపాస్ సర్జరీ చేయించుకుని రెండు నెలల తరువాత అమలాపురం వచ్చిన వచ్చిన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ శనివారం వెంకటేశ్వర స్వామివారిని దర్శించు కున్నారు. ఈ సందర్భంగా మంత్రి విశ్వరూప్‌కు ఆలయ చైర్ పర్సన్ దూడల విరీతదేవి ఫణి, ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు ఘన స్వాగతం పలికారు. కుటుంబ సమేతంగా విచ్చేసిన మంత్రి విశ్వరూప్ స్వామివారిని దర్శించుకున్నారు. దర్శనానంతరం వేదపండితులు మంత్రికి ఆశీర్వచనం, తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం మంత్రి ఆలయంలో ఇటీవల చేసిన అభివద్ధి, అన్నదానం, ప్రసాదం పంపిణీపై మార్పుల కోసం ట్రస్ట్ బోర్డు సభ్యులను, చైర్మన్‌ను అభినందించారు.

పట్టణంలో తాగునీరు వృథా

ప్రజాశక్తి -మండపేట


వృథాగా పోతున్న తాగునీరు

పట్టణంలో పలుచోట్ల పైపులైన్ల లీకేజీల కారణంగా తాగునీరు వథాగా పోతోంది. స్థానిక కపిలేశ్వరపురం రోడ్డులో గ్రంథాలయం వద్ద ఉన్న పైపులైన్ దెబ్బతినడంతో సమారు పది రోజులుగా నీరు వథాగా డ్రైన్ లోకి పోతుందని దీంతో డ్రైనేజీ మురుగు నీరు, వ్యర్థాలు లోపలికిపోయి తాగునీరు కలుషితమయ్యే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ప్రజా ఆరోగ్యని దష్టిలో ఉంచుకుని అధికారులు తక్షణమే మరమ్మతులు చేపట్టి వథాగా పోతున్న నీటిని అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

మరమ్మతులు చేపడతాం

ఈ విషయంపై మున్సిపల్ ఎఇ సత్యనారాయణ వివరణ కోరగా ఆర్ అండ్ బి రోడ్డు క్రింద పైప్ లైన్ పగలడంతో తాగునీరు లీకేజ్ అవుతుందని సోమవారం ఆర్అండ్‌బి అధికారులతో మాట్లాడి పైపునకు మరమ్మతులు చేపడతామన్నారు.